RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 113 శనివారం ఫిబ్రవరి15 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ఫత్తేపురంలో దళితులపై తిరగబడ్డ దొరబిడ్డ

**-లబోదిబో మంటున్న ఫత్తేపురం గ్రామం దళితులు**

**-దళితులకు ఇచ్చిన భూమి తిరిగి ఇవ్వాలంటూ డిమాండ్**

**-గత 70 సంవత్సరాల నుండి ఎన్టీఆర్, రాజశేఖర్ రెడ్డి హాయంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకున్నారు**

**-గ్రామపంచాయతీలో రికార్డులో పేరు నమోదు చేసుకొని ఇంటి పన్నుతో సహా కడుతున్నారు**

**-దళితులకు అన్యాయం జరిగితే సహించేది లేదు ఉద్యమం ఉధృతం చేస్తాం**

**-గుడి బడి అంబేద్కర్ విగ్రహం సిసి రోడ్లు మురుగు కాలువలు ఊరు నిర్మాణం చేసుకోవడం జరిగింది**

**అడిషనల్ కలెక్టర్ రాంబాబు కి వినతి పత్రం అందజేసిన ఫత్తేపురం దళితులు**

**-జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్**







మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామంలో 70 సంవత్సరాల క్రితం దళితులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు, భూములపై మాకు హక్కులు ఉన్నాయంటు దానం చేసిన అబ్బు ఆ గ్రామంలో దొరగా పేరుపొందినటువంటి కేశవరావు మనవడు రాధాకృష్ణ కోర్టు ద్వారా స్టే తీసుకురావడం అన్యాయమని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ అన్నారు. పత్తేపురం గ్రామ దళితులు బలహీన వర్గాలు మా భూములు మా ఇల్లు పోతాయని ఆందోళనతో ఎమ్మార్పీఎస్ కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అడిషనల్ కలెక్టర్ రాంబాబు కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫత్తేపురం గ్రామంలోని సర్వేనెంబర్ 258,249 లలో ఆ క్రమంలో ఆ గ్రామంలో దొరగా పేరుపొంది 70 ఏళ్ల క్రితం పెత్తనం చేసినటువంటి హరిసుర కేశవరావు అనేటువంటి దొరకు సంబంధించి భూములు ఆనాడు దళితులు,బలహీన వర్గాల వారికి వెట్టి చాకిరీ, సేవ చేసినందుకు సుమారు 27 ఎకరాల్లో ఇళ్ల స్థలాలకు, వ్యవసాయం సాగుకు భూమిని ఇవ్వడం జరిగిందన్నారు నాటినుండి దళితులు కేశవరావు ఇచ్చినటువంటి స్థలంలో ఎన్టీఆర్ హయం నుండి రాజశేఖర్ రెడ్డి హయం వరకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వారు ఇచ్చినటువంటి ఆ ఇళ్ల స్థలాల పక్కనే ఆ గ్రామానికి సంబంధించిన గుడి,బడి అంబేద్కర్ విగ్రహం, సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. దళితులు నిర్మించుకున్న ఇండ్లకు గ్రామపంచాయతీ రికార్డులు పేర్లు నమోదు చేసుకొని ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నారని తెలిపారు. కేశవరావుకు సంబంధించి వారి కుటుంబ సభ్యులలో ఒకరైన మూడో తరం కు చెందిన రాధాకృష్ణ అనే వ్యక్తి ప్రస్తుతం ఆ భూములు మా కుటుంబ సభ్యుల పేరు మీద ధరణిలో ఉన్నాయని అక్కస్సుతో కోర్టుకెళ్లి స్టే తీసుకువచ్చి దళితులను బలహీన వర్గాలను ఆ భూమి నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నం చేయడం అన్యాయమని అన్నారు. 70 ఏళ్ల కింద ఇచ్చినటువంటి భూములు ధరణిలో ఉన్నటువంటి లోసుగుల ఆధారంగా నేడు కొంతమంది పెద్దలు ఇలాంటి చర్యలకు పాల్పడడం దుర్మార్గం అన్నారు. వీటి విషయంపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి ఏళ్ల తరబడి భూములు కబ్జా కలిగి సాగు చేసుకుని జీవిస్తున్న వారికే ఆ భూములు దక్కే విధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా ఇండ్ల స్థలాలు పేదలకు చేందే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల దళితులను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు ఎడవెల్లి అరుణ్ ఫతేపురం గ్రామ దళితులు మచ్చ గోపాల్, వీరబాబు,మహేష్, లక్ష్మణ్,వెంకన్న,ప్రదీప్, వెంకటేష్,సైదులుసందీప్, కమలమ్మ,బిక్షమమ్మ,దుర్గమ్మ,సునీత,నాగమ్మ,గీత,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

